

చిన్నారికి డెంగీ.. అప్రమత్తమైన వైద్య సిబ్బంది

కాశినాయన : మండల పరిధిలోని మిద్దెల దళితవాడలో ఆరేళ్ల చిన్నారికి డెంగీ అని నిర్ధారణ అయింది. దీంతో నరసాపురం వైద్య సిబ్బంది అప్రమత్తమై మంగళవారం దళితవాడలోని 35 కుటుంబాల ఇళ్లల్లో పైరేత్రం స్ప్రేయింగ్ చేయించారు. వివరాలు.. దళితవాడలోని ఓబయ్య కుమార్తె ఎర్రవల్లి హైమావతి అనే చిన్నారికి జ్వరం రావడంతో ఈనెల 11న కడప రిమ్స్‌కు వెళ్లి వైద్యం చేయించారు. అక్కడ రక్తనిర్ధారణ పరీక్షలు చేయగా మరుసటి రోజు డెంగ్యూ అని నిర్ధారణ కావడంతో రిమ్స్‌లోనే వైద్యం చేయించారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం బాగుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో నరసాపురం వైద్య సిబ్బంది దళితవాడను సందర్శించి పైరేత్రం స్ప్రేయింగ్ చేయించారు. అనుమానుతుల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారులు శ్రీనివాసులురెడ్డి, సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



కార్యకర్తలకు అండగా ఉంటా

- సమర్థులకే నాయకత్వ బాధ్యతలు
- స్టీల్‌ప్లాంట్ శంకుస్థాపనలపై ఎద్దేవా
- చక్కెర, పాల కర్మాగార పునరుద్ధరణేదీ?
- జోన్-5 సమీక్షా సమావేశంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు



పెద్దదర్గాకు పూల చాదర్‌ను తీసుకొస్తున్న చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/కడప అర్బన్

సమర్థ కార్యకర్తలను గుర్తించే బాధ్యత నాదని, క్షేత్రస్థాయిలో ఓట్లు తెచ్చే బాధ్యత మీరు తీసుకోవాలని కార్యకర్తలనుద్దేశించి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని పుత్తా ఎస్టేట్‌లో జోన్-5 సమీక్షా సమావేశానికి హాజరై మాట్లాడుతూ జోన్‌ల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీని సంస్థాగతమైన అసెంబ్లీ, క్లస్టర్, యూనిట్, మండల వారీగా బలోపేతం చేయడంపై దృష్టి సారించామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని 100 మందికి ఇద్దరు సాధికార సారధులను నియమిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన నిరసన పిలుపు, ఇంటింటికీ క్యాంపెయిన్, బాదుడేబాదుడు, ఇదేమి ఖర్మ వంటి నిరసన కార్యక్రమాల్లో పనితీరును రివ్యూ చేశామని తెలిపారు. జోన్-5లోని 35 అసెంబ్లీల పరిధిలోని ప్రొద్దుటూరు, కల్యాణదుర్గం, రాప్తాడు నియోజకవర్గాల్లో మెరుగైన పనితీరు కనిపిస్తున్న నేపథ్యంలో ఇన్‌ఛార్జులు అనుభవాలను తెలియజేయాలన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌కు మూడు శంకుస్థాపనలు చేయడమేమిటని ప్రశ్నించారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ చిరునామా నిలిచిందని చెప్పారు. టిడిపి హయాం నాటి రంజాన్‌తోఫా, పండుగ కానుకలు, విదేశీవిద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి సంక్షేమాన్ని నిర్వీర్యం చేశారన్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకుని హోదాలో ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలైన చెన్నూరు చక్కెర, ప్రొద్దుటూరు పాల కేంద్రం పునరుద్ధరణ సంగ తేమిటని నిలదీశారు. అనంతరం ఇటీవల కడప పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి నరసింహులు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో ఆయన భార్యకు రూ.9 లక్షల చెక్కును అందజేశారు. పెద్దదర్గాలో ప్రార్థనల అనంతరం ఇఫ్తార్ విందుకు హాజరై ప్రసంగించారు. సమీక్షా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, కడప, నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం జిల్లాలకు చెందిన అధ్యక్షులు, 35 నియోజకవర్గాల ఇన్‌ఛార్జులు, ఎమ్మెల్సీలు రామ గోపాల్‌రెడ్డి, బిటి నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్, శ్రీనివాసరెడ్డి, కాలువ శ్రీనివాసులు, మాజీ మంత్రి అమర్ నాథ్‌రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథిరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి అమీర్‌బాబు, పుత్తా నరసింహారెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, ప్రవీణ్‌కు మార్‌రెడ్డి, భూపేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరద రాజులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీలు బచ్చల పుల్లయ్య, శివనాథరెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షులు ఝాన్సీ, జిల్లా నాయకులు గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, జంబాపురం రమణారెడ్డి, ముక్తియార్‌తోపాటు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎప్పుడు ఎన్నికలొచ్చినా గెలుపు టిడిపిదే :అచ్చెన్నాయుడు

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గెలుపు టిడిపిదేనని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెం నాయుడు అన్నారు. మంగళవారం పుత్తా ఎస్టేట్లో జోన్ 5 సమావేశం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వై.ఎస్. జగన్‌లాంటి దుర్మార్గపు సిఎంను చూడలేదని పేర్కొన్నారు. వైసిపిలాగా తెలుగుదేశం పార్టీ గాలికి పెట్టిన పార్టీ కాదని తెలిపారు. విశ్వవిఖ్యాత నట సార్వ భౌమ ఎన్ టి రామారావు స్థాపించిన పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి ఇడుపులపాయలో నోట్ల కట్టలు పాతిపెట్టారని, ఆ కట్టలు ఎన్నిక లప్పుడు బయటకు తీసి గెలవాల నుకుంటున్నారని విమర్శించారు. గతంలో కోడి కత్తి ద్వారా సానుభూతి పొందాలనుకుంటే కుదరక, సొంత బాబాయిని చంపి జగన్మోహన్ రెడ్డి ముందుకొచ్చారని ఆరోపించారు. వివేకా హత్యకేసులో అనుమానితుడుగా ఉన్న ఆయన తమ్ముడు అవినాష్ రెడ్డి, నిందితులుగా ఉన్న వారి ఆడవాళ్లతో వివేకాకు సంబంధాలు అంటగట్టడం విచారకరమన్నారు. టిడిపి పోలిటి బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి ప్రసంగిస్తూ 40 సంవత్సరాల వైఎస్ కుటుంబ పాలనలో జిల్లాకు ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు.

బిజెపిని ఓడించడమే నిజమైన దేశభక్తి

రాజకీయ ప్రచారభేరి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



సభలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్


దేశ రాజ్యాంగ లౌకిక వ్యవస్థను నాశనం చేస్తున్న కేంద్రంలోని బిజెపిని ఓడించడమే నిజమైన దేశభక్తి అని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పేర్కొన్నారు. సిపిఎం, సిపిఐ ప్రచార భేరిలో భాగంగా మంగళవారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ సర్కిల్‌లో సిపిఎం మండల కార్యదర్శి ఎన్. భైవరప్రసాద్ అధ్యక్షతన రాజయీక ప్రచార భేరి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దేశ రాజ్యాంగ లౌలిక వ్యవస్థ వినాశనానికి బిజెపి వ్యూహాత్మకంగా, హిందుత్వ ఉగ్రవాద భావ జాలతో గట్టి కృషి చేస్తోందని చెప్పారు. ఇది దేశ సమైక్యతకు, సమగ్రతకు, లౌకిక చట్టాల రద్దుకు, పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులు హరించడానికి దారితీస్తుందని చెప్పారు. ఈ పరిణామం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా నిర్వహించబోయే జనగణనతోపాటు కుల గణన జరగాలని, అప్పుడే దేశంలోని పేదరికం ఏ రూపంలో ఉందో తెలుస్తుందని తెలిపారు. బిసి ప్రధాని అని చెప్పుకుని తిరుగుతున్న మోడీ బిసిల కులగణన ఎందుకు చేయరని ప్రశ్నించారు. మోడీ, అమిత్‌షా, నడ్డాలు దేశ ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన అవసరమెంతైనా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె. శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులు, సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌసియాబేగం, నాయకులు రవి, బి. కోడూరు మండల కార్యదర్శి ఓబయ్య, కలసపాడు మండల కార్యదర్శి సగిలి గురయ్య, విజయమ్మ, బిబి, మేరి, రత్నమయ్య పాల్గొన్నారు.

గృహనిర్మాణ లక్ష్యాన్ని సాధించాలి : కలెక్టర్

కడప : జగన్న గృహ నిర్మాణ లక్ష్యాన్ని సాధించాలని కలెక్టర్ వి. విజయ్ రామ రాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సభాభవన్ నుంచి జెసి జి. గణేష్‌కుమార్, కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడీ కృష్ణయ్యతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, వంటి వాటిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి పేద వారికి ఇంటి స్థలం, సొంత ఇల్లు ఉండాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలోని లే అవుట్లలో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ప్రారంభంకాని ఇళ్లన్నీ సత్వరమే ప్రారంభించి పునాది స్థాయికి తీసుకురావాలని అన్నారు. జగనన్న గృహ నిర్మాణాలలో ముఖ్యంగా విద్యుత్, నీటి సరఫరాకు త్వరితగతిన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఒలుధర్మ చంద్రారెడ్డి, వెంకట రమణ, వెంకటేష్, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులైన నియోజకవర్గ, మండల ప్రత్యేకాధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

బద్వేలు ప్రభుత్వాస్పత్రిలో కరోనా కలకలం

- వైద్యుడు, మరో ఇద్దరికి పాజిటివ్‌గా నిర్ధారణ



ప్రజాశక్తి- బద్వేలు

కడప జిల్లా బద్వేలు ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా కలకలం రేగింది. ఆస్పత్రి వైద్యుడితో పాటు మరో ఇద్దరు సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. స్థానిక ప్రభుత్వ సీమాంకు ఆసుపత్రిలో మూడు రోజులుగా కరోనా పరీక్షతు నిర్వహిస్తున్నారు. ప్రజలు కరోనా పరీక్షలకు ముందుకు రాకపోవడంతో తొలుత ఆస్పత్రి సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత ప్రజలు కూడా పరీక్షలు చేసుకున్నారు. వారందరికీ నెగిటివ్ వచ్చిందని, డాక్టర్‌తో పాటు మరో ఇద్దరు సిబ్బందికి కరోనా పాజిటివ్‌గా వచ్చిందని ఆస్పత్రి సూపరింటెండెంట్ రాం ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కరోనా తగ్గేదాక హోం క్వారంటైన్‌లో ఉండాలని వారికి సూచించమన్నారు. ప్రజలు కూడా జ్వరం, దగ్గు ఉంటే పరీక్షలు చేయిం చుకోవాలని తెలిపారు. కరోనా రాకుండా మాస్కులు ధరించి, సామాజిక దూరం పాటించాలని పేర్కొన్నారు. కరోనా లక్షణాలు ఉంటే ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. డాక్టర్, ఇద్దరు సిబ్బందికి ఎక్కడి నుంచి వచ్చింది, వారు ఎక్కడెక్కడికి వెళ్లారనేదానిపై విచారిస్తున్నామని పేర్కొన్నారు.

హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

సంచలన తీర్పు ఇచ్చిన ప్రొద్దుటూరు అదనపు కోర్టు జడ్జి

ఒక్కొక్కరికి రూ.11 లక్షలు జరిమానా



జైలు శిక్ష పడిన కిరణ్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-ఎర్రగుంట్ల

మండల పరిధిలోని పొట్లదుర్తి గ్రామంలో 2019వ సంవత్సరంలో జరిగిన హత్య కేసులో నేరం రుజువు కావడంతో ప్రొద్దుటూరు అదనపు కోర్టు జడ్జి జి.ఎస్. రమేష్‌కుమార్ ఇద్దరికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికీ రూ. 11 లక్షలు జరిమానా విధిస్తూ మంగళవారం సంచలన తీర్పు ప్రకటించారు. వివరాలు.. 2019లో ఎర్రమల చెన్న కృష్ణారెడ్డి అనే వ్యక్తి మీద రూ. కోటి ఇన్సూరెన్సు చేయించి, ఆ మొత్తాన్ని పొందడానికి తన అల్లుడు రాయపాటి కిరణ్ కుమార్‌రెడ్డి అతని స్నేహితుడు మల్లెం శ్రీనివాసులురెడ్డి కలిసి కారు యాక్సిడెంగ్‌గా చిత్రీకరించి చంపించారు. ఈ సంఘటన అప్పట్లో సంచలనంగా మారింది. అప్పటి ఎర్రగుంట్ల సిఐ బి.వి.రమణ ఈ కేసును దర్యాప్తు చేసి నిందితులు ఎర్రముల్ల కృష్ణారెడ్డిని, రాయపాటి కిరణ్‌కుమార్‌రెడ్డిని రిమాండ్‌కు పంపారు. తరువాత విచారణలో సిఐ ఇన్‌స్పెక్టర్ సదాశివయ్య కేసును ఛార్జ్‌షీట్ వేశారు. ఆయన తరువాత వచ్చిన సిఐ మంజునాథరెడ్డి, ఎస్ఐలు కృష్ణయ్య, ప్రవీణ్‌కుమార్ ఇద్దరి నిందితులకు జీవిత శిక్ష పడడానికి కృషిచేశారు. ఈ సందర్భంగా సిఐ మంజునాథరెడ్డి మాట్లాడుతూ ఇద్దరి నిందితులపై నేరం రుజువు అయినందున ప్రొద్దుటూరు అదనపు కోర్టు జడ్జి రమేష్ కుమార్ వారికి జీవిత ఖైదుతోపాటు ఒక్కొక్కరికి రూ. 11 లక్షలు జరిమానా విధించారని చెప్పారు. జరిమాన కట్టని సమయంలో మరో 8 ఏళ్ల అదనపు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. దర్యాప్తులో సాక్షులను ప్రవేశపెట్టి కీలక పాత్ర వహించిన అధికారులను, ప్రభుత్వ లాయర్ రామ్‌ప్రసాద్‌రెడ్డిని ఎస్ అన్బురాజన్, ఉన్నతాధికారులు అభినందించారు.

ఆటో డ్రైవర్ రక్తదానం

పోరుమామిళ్ల టౌన్ : మండలంలోని దుగ్గాయపల్లికి చెందిన వెంకట సుబ్బమ్మ అనే గర్భిణి పోరుమామిళ్లలోని ప్రయివేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ నిమిత్తం చేరారు. చికిత్సలు చేసిన బి. పాజిటివ్ రక్తం ఏర్పాటు చేసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులకు చెప్పారు. బంధువులు రైట్‌హ్యాండ్ ఛారిటబుల్ ట్రస్టును ఆశ్రయించగా వ్యవస్థపకులు నాయబ్‌రసూల్ స్పందించి దుగ్గాయపల్లెకు చెందిన ఆటోడ్రైవర్ దండు బోయిన నాగేంద్రచే రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా నాయబ్‌రసూల్ దాతను అభినందించారు. కుటుంబ సభ్యులు దాతకు, ట్రస్టు వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేవారు. కార్యక్రమంలో రైట్ హ్యాండ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు అఖిల్, రమణ పాల్గొన్నారు.

దుబాయ్‌లో 'మా నమ్మకం నీవే జగనన్న'

పోరుమామిళ్ల టౌన్ : ఎపి గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ప్రభుత్వ సలహాదారులు పి. నాగార్జునరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం దుబాయ్‌లో 'మా నమ్మకం నీవే జగనన్న' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎపి నుంచి బతుకుదెరువు కోసం దుబాయ్‌కు వచ్చిన వారి యోగక్షేమాలు తెలుసుకున్నామని చెప్పారు. సిఎం జగన్ అమలు చేస్తున్న పథకాలు వారికీ అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారని చెప్పారుఉ. కార్యక్రమంలో ఆయన సతీమణి సురేఖ, ప్రసన్న సోమిరెడ్డి, శ్రీనివాస్, విజయ రెడ్డి, నీలిమ, మోహన్ పాల్గొ న్నారు.

టి-20 జిల్లా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఎస్.ఎం.డి.రఫీ

కడప : ఈనెల 21 నుంచి 26 వరకు కడపలో నిర్వహించే ఎసిఎ సౌత్ జోన్ సీనియర్స్ టి- 20 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలలో పాల్గొనే కడప జట్టు కెప్టెన్‌గా ఎస్.ఎం.డి రఫీ వ్యవహరించినట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్ తెలిపారు. సీనియర్స్ టి -20 జిల్లా జట్టును మంగళవారం ఆయన ప్రకటించారు. జట్టు కెప్టెన్‌గా ఎస్‌ఎండి రఫీ, వైస్ కెప్టెన్‌గా టీ. వంశీకృష్ణ వ్యవహరిస్తారని తెలిపారు. జట్టు సభ్యులుగా జి. జయవర్ధన్, డి. నరేన్ రెడ్డి, ఎస్. ధ్రువ కుమార్ రెడ్డి, ఎస్. జహీర్ అబ్బాస్, పి. జాఫర్ అలీ ఖాన్, జి.వి. పవన్ కుమార్ రెడ్డి, ఎం. హరి శంకర్ రెడ్డి, కె. యశ్వంత్, షేక్ ఆరిఫ్ భాష, షేక్ ఆసిఫ్ హుస్సేన్, ఎం. మదన్ కుమార్, ఏ. యువరాజ్, కె. సుదర్శన్, కె. మారుతి శంకరాచారి వ్యవహరిస్తారని తెలిపారు. స్టాండ్ బైలుగా ఎం. శ్రీనివాసుల రెడ్డి, ఎం. చెన్నారెడ్డి, ఎం. విజయ భావేంద్ర, జి. ఆంజనేయులు, ఎస్. ఆదిల్ హుస్సేన్, పి. వెంకటేష్ కీర్తన్, వి. ధనుష్ రెడ్డి, కె. వెంకట సతీష్, షేక్ అస్లాం ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా జట్టు కోచ్ మరియు మేనేజర్ గా ఎస్. అబూబకర్ వ్యవహరిస్తారన్నారు.

ప్రయివేట్ ఉపాధ్యాయులపై ఒత్తిడి ఆపాలి

కడప అర్బన్ : కార్పొరేటు పాఠశాలలో రాబోవు విద్యా సంవత్సరం కోసం ఇప్పటి నుంచే అడ్మిషన్ల కసం యాజమాన్యాలు ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయని, అలాంటి వారిపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, డిమాండ్ చేశారు. స్థానిక డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఏటా కార్పొరేటు పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు అడ్మిషన్ల పేరుతో లక్ష్యాన్ని విధిస్తున్నారని చెప్పారు. కొత్త అడ్మిషన్లు చేయించకపోతే ఇంక్రిమెంట్లలో కోత, ఉద్యోగం తొలగింపు వంటి చర్యలకు పాల్పడుతున్నారని వాపోయారు. ఒకవైపు పూర్తిగా విద్యా సంవత్సరం పూర్తి అవ్వకముందే భారీ హోర్డింగులుతో అనధికారికంగా అడ్మిషన్లు ముందస్తుగా జరుపుతున్నారని అన్నారు. ఏడాది అంతా చదువులు చెప్పించుకుని ఉపాధ్యాయుల వేతనాల్లో కోతలు విధిస్తున్నారని చెప్పారు. సమావేశంలో నగర అధ్యక్షులు షాకీర్, నగర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

కడప అర్బన్ : గురుకుల ప్రవేశ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి డాక్టర్ ఆర్ రంగనాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం విద్యాసాగర్ హాస్పిటల్‌లో ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల ప్రవేశ పరీక్ష గురించి విద్యార్థులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో భాగంగా ముక్కా వారి పల్లె గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, సువిశాలమైన ప్రాంగణాలలో గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో బాలురకు ముక్కావారి పల్లి, బాలికలకు మైలవరం గురుకుల పాఠశాలలలో 2023 -24 సంవత్సరానికి 5వ తరగతికి, 6,7,8వ తరగతులలో ఖాళీ సీట్లకు ప్రవేశం కోసం మే 20న ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. ఈనెల 24 లోపల ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

జాతి సంపద రక్షణ బాధ్యత అందరిదీ

కడప అర్బన్ : మన పూర్వీకులు రక్షించి ఇచ్చిన సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు వక్తలు అన్నారు. ప్రపంచ వారసత్వ దినోత్సవ సందర్భంగా మంగళవారం భారత జాతీయ కళా వారసత్వ పరిరక్షణ సంస్థ (ఇంటాక్), లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీల సహకారంతో నగరంలోని మహావీర్ మ్యూజియంలో సభ నిర్వహించారు. మన స్వంత ఆస్తుల కంటే జాతి మనకిచ్చిన ఆస్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని బిసి సంక్షేమశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఇంటాక్ జిల్లా కన్వీనర్ ఎస్. ఎలియాస్ రెడ్డి వారసత్వ కట్టడాల గురించి వివరించారు. లయన్స్ క్లబ్ ఫాస్ట్ గవర్నర్ మానస చిన్నపరెడ్డి రాయలసీమలోని మాట్లాడుతూ కట్టడాలతోపాటు మన సంస్కృతి, సంప్రదాయాలు కూడా వారసత్వ సంపదలేనని చెప్పారు కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల విభాగం సమన్వయకర్త డాక్టర్ కోట మృత్యుంజయరావు లయన్స్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆర్.రంగనాథరెడ్డి మాట్లాడారు. నూతన కో- కన్వీనర్ గా పీవీ సుబ్బారెడ్డిని నియమించినట్లు తెలిపారు.

విద్యా కేంద్రం ఉపయోగకరం

కడప అర్బన్ : విద్యాకేంద్రం ఉపయోగకరమని ఏకలవ్యవ విద్య ట్యూషన్ కేంద్ర సంస్థ సలహాదారు డాక్టర్ గునిశెట్టి శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తారకరామ నగర్‌లో ఉన్న ఏకలవ్య విద్యా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. బాషా పరమైన, గణిత, సాధారణ పరిజ్ఞానం సామర్థ్యాలను విద్యార్థులతో ముచ్చటించి పరిశీలించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. కేంద్రం బోధకురాలు అమలుజేస్తున్న బోధనా విధానాలను అడిగి తెలుసుకుని, తగు సూచనలిచ్చారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని సాయంత్రం చల్లని సమయంలో నిర్వహించాలని సూచించారు. కమిటీ సభ్యురాలు విజయలక్ష్మి పిల్లల ఆరోగ్య దేహదారుఢ్య అలవాట్లు గురించి తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా కో- ఆర్డినేటర్ నరేష్, ట్యూటర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి : జడ్జి

కడప : యువత ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఉంటే కొంతమేరకైనా మానవ అక్రమ రవాణాలను అరికట్టవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. కవిత అన్నారు. మంగళవారం డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో నగరంలోని రామాంజనేయపురంలో ఉన్న పాలిటెక్నిక్ మహిళా కళాశాలలో నల్సా న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ పథకం 2015 గురించి వివరించారు. చదువుకునే వయసులో చదువు పైన శ్రద్ధ పెట్టి ఏ సమస్య వచ్చినా యాజమాన్యం, తల్లిదండ్రుల దృష్టికి తీసుకొని వచ్చి ఆ సమస్యలను పరిష్కరించుకున్నట్లయితే మానవ అక్రమ రవాణా భారీన పడకుండా ఉండవచ్చు అని అన్నారు. అనంతరం స్టాల్స్‌ను జడ్జి సందర్శించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్, పాలిటెక్నిక్ మహిళ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి, లెక్చరర్స్, విద్యార్థినులు పాల్గొన్నారు.

పంపు హౌస్ పరిశీలన

ప్రజాశక్తి - కడప అర్బన్

కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మార్నింగ్ విసిట్ లో భాగంగా ఎస్‌టిపి సబ్ లెవల్ వద్ద ఉన్న బరియల్ గ్రౌండ్స్‌ను, పంపుహౌస్‌ను మంగళవారం పబ్లిక్ హెల్త్ విభాగం, నగరపాలక ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎస్‌టిపి పంపు హౌస్ పరిశీలనలో భాగంగా నాలుగు జోన్లకు సంబంధించిన అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ వ్యవస్థను ఉపయోగంలోనికి తీసుకురావాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పంపు హౌస్ ప్రక్కన ఉన్న డ్రైన్‌లను మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - వల్లూరు

పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడే పుష్పగిరి క్షేత్రంలో మంగళవారం వైభవంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభవయ్యాయి. ఉదయం నుంచి శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి, శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, అఖండ దీపారాధన, అంకురార్పణ నిర్వహించారు. సాయంత్రం పుట్టమన్ను తీసుకొచ్చి శాస్త్ర షోత్తరంగా ఆలయ అర్చకులు మేదిని పూజ నిర్వహించారు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.

పాత కలెక్టరేట్‌కు పూర్వవైభవం తీసుకురావాలి

ప్రజాశక్తి - కడప

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా మంగళవారం బ్రిటిష్ ప్రభుత్వ కాలం నుంచి ఉన్న పాత కలెక్టర్ కార్యాలయాన్ని పెన్షనర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి, కార్యదర్శి రామమూర్తి నాయుడు ,సంఘ సభ్యులతో కలిసి సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. గతంలో కలెక్టరేట్‌కు జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చి పోయే ప్రజానీకంతో నిత్యం కళకళ లాడేదని , ప్రస్తుతం కలవిహీనమైందని, భావి తరాలకు తీపి గుర్తులుగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపైనా, ప్రజాప్రతినిధులపైనా ఉందని పేర్కొన్నారు. పర్యాటక ప్రదేశంగా రూపుదిద్ది, పూర్వ వైభవాన్ని తేవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పర్యాటక అభిమానులు అబ్దుల్ రాయల్ కరిముల్లా, నాగేష్, నారాయణరెడ్డి, రాయుడు, నాగయ్య పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో వైసిపి ఎస్‌సి సెల్ నాయకుల నిరసన

కడప : టిడిపి అధినేత చంద్రబాబుకు నిరసన సెగ తగిలింది. మంగళవారం కడపలో ఏర్పాటుచేసిన జోన్ 5 సమావేశానికి చంద్రబాబు నాయుడు వచ్చారు. వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు, నల్లజెండాలతో కాన్వాయ్ వెళ్లే మార్గంలో నిరసన వ్యక్తం చేశారు. దళితులను కించపరిచేలా మాట్లాడిన లోకేష్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిరసన కారులను వినోద్, సునీల్ కుమార్‌ను అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిరసన కార్యక్రమంలో సుబ్బా రెడ్డి, చెన్నయ్య , త్యాగరాజు , బండి బాబు, కె. సంపత్, చైతల్యా దత్త సాయి జస్వ , చైతన్య , గరుడాద్రి , తులసమ్మ, సుశీలమ్మ, జ్యోతి మరియాలు , లక్ష్మి నారాయణ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబును సత్కరించిన వికాస్ హరికృష్ణ

ప్రజాశక్తి - కడప



చంద్రబాబును సన్మానిస్తున్న వికాష్‌హరికృష్ణ

కడప నగరంలోని పుత్త ఎస్టేట్స్‌లో మంగళవారం టిడిపి జోన్-5 సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశానికి విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడును కడప జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి మరింతగా పాటుపడతామని ఈ సందర్భంగా వికాసరి కృష్ణ వారికి చెప్పారు.

అగ్ని ప్రమాదాలను ధైర్యంగా ఎదుర్కోవాలి



అవగాహన కల్పిస్తున్న అన్నిమాపక అధికారి బసిరెడ్డి

కడప సిటీ : అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండి, ధైర్యంగా ఎదుర్కొవాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి. బసిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరం లోని అగ్నిమాపక కేంద్రం పరిధిలోని గరీశ, ప్రసాద్ గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల్లో అక్కడికి సిబ్బందికి గ్యాస్ ప్రమాదాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. గ్యాస్ ప్రమాదాలు ఎలా నివారణించలో వారిచే ప్రయోగాత్మకంగా చేయించారు. అగ్ని ప్రమాదాలేగాక విపత్తులు సంభవించినప్పుడు అప్రమత్తంగా ఉంటూ సమాచారాన్ని 101, 08562 242299, 9963737191 నంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో గరీశ ఏజెన్సీ ప్రొపయిటర్ జి.వెంకతంరెడ్డి, కడప అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

జీవాల ఆరోగ్యానికి నట్టల నివారణ మందు ఉత్తమం

ప్రజాశక్తి - ముద్దనూరు

జీవాలకు నట్టల నివారణ మందు తాగించడం వల్ల అవి ఆరోగ్యంగా ఉంటాయని వేల్పుచెర్ల పశువైద్యాధికారి హిమబిందు తెలిపారు. మండలంలోని నలబల్లె గ్రామంలో డ్వామా కడప వారి సౌజన్యంతో మంగళవారం వేల్పుచెర్ల పశు వైద్యాధికారి హిమబిందు ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నట్టల నివారణ మందు జీవాలకు ఆరోగ్యకరమన్నారు. పాడి రైతులకు, పశు కాపరులకు మినరల్ మిక్చర్, లివర్ టానిక్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో టెక్నికల్ ఆఫీసర్ నరసింహ యాదవ్, వాటర్ షెడ్ చైర్మన్ రామారెడ్డి, జెవిఒ రంగనాయకులు పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ హిమబిందు

క్యాంపస్ ఎంపికల్లో 11 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి - చాపాడు

స్థానిక చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన చివరి సంవత్సరం విద్యార్థులకు, ఇతర కళాశాల విద్యార్థులకు హైదరాబాదుకు చెందిన సి.వి.కార్ప్ కంపెనీ వారు రాత పరీక్షలు నిర్వహించారు. ఇందులో 132 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి టెక్నికల్, హెచ్ఆర్ ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపికలు చేశారు. వీరిలో 11 మంది ఎంపికయ్యారు. ఎంపికైన వారికి వివిధ ఉద్యోగాలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. వీరిని కళాశాల చైర్మన్ డాక్టర్ వి.జయచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై.శ్రీధర్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

టిడిపి సమావేశానికి హాజరైన నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

కడపలో మంగళవారం జరిగిన టిడిపి జోన్-5 విస్తృతస్థాయి సమావేశానికి టిడిపి మండల నాయకులు హాజరయ్యారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్‌రెడ్డి, బిసి జిల్లా అధ్యక్షులు మేకల బాబు, మండల ప్రధాన కార్యదర్శి మేకల సుదర్శన్, టిడిపి నాయకులు రవిశంకర్‌రెడ్డి, నారపురెడ్డి, వీరశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఎయిర్ పోర్ట్‌లో కలిసి శాలువాతో సన్మానించారు.



సమావేశంలో పాల్గొన్న టిడిపి మండల నాయకులు

ప్రొద్దుటూరు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగదేశం పార్టీ విజయం తథ్యమని ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడుకు తెలిపానని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్ పేర్కొన్నారు. చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం కడపలో జరిగిన జోన్-5 సమీక్షా సమావేశంలో ముక్తియార్ పాల్గొన్నారు. అధికారంలో ఉన్న వైసిపి అప్రజాస్వామిక పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. బటన్ నొక్కుడు, పన్నుల బాదుడు, ప్రశ్నిస్తే వేధింపులు మినహా ఈ పాలనలో ఏమీలేదన్నారు. పేదవాడే దేవుడు, సమాజమే దేవాలయంగా ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేస్తామని ముక్తియార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు సీనియర్ నాయకులు వరదరాజులరెడ్డి, ఇంచార్జి ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నట్లు తెలిపారు.

జమ్మలమడుగు రూరల్ : రానున్న ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి రావడం ఖాయమని జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ళ భూపేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మలమడుగు నుంచి వెళ్లి కడపలో చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ, రాక్షస పాలన సాగుతోందన్నారు. రాక్షస పాలన అంతం కావాలంటే ప్రజలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. జమ్మలమడుగు నుంచి పెద్ద ఎత్తున భూపేష్‌రెడ్డి కడపకు కార్యకర్తలతో వెళ్లారు.

వేంపల్లె : కడప పట్టణంలో మంగళవారం జరిగిన టిడిపి సమీక్ష సమావేశానికి వేంపల్లె టిడిపి నాయకులు తరలి వెళ్లారు. కడప ఎయిర్ పోర్ట్‌లో చంద్రబాబుకు టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ పుష్పగుచ్ఛమిచ్చారు. అనంతరం కడప పట్టణంలోని పుత్తా ఎస్టేట్‌లో జరిగిన నిర్వహించిన టిడిపి సమావేశానికి తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, నల్లగారి కృష్ణారెడ్డి, ఎల్‌బిఆర్ భాస్కర్‌రెడ్డి, గొటురు నాగభూషణం, పూల అల్లాభక్షు, మాబు షరీఫ్, అల్లా బకాష్, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు హాజరయ్యారు.

పులివెందులలో పారిశుద్ధ్యం భేష్..!

తడి, పొడి చెత్త సేకరణకు ప్రత్యేక వాహనాలు-మళ్లీ స్వచ్ఛభారత్ అవార్డు కోసం ప్రయత్నం-ఇండోర్ తరహాలో పురపాలకను తీర్చేదిశగా అడుగులు



పొడి చెత్తను శుద్ధి చేసే కర్మాగారం



చెత్తను సేకరిస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో పారిశుద్ధ్యం భేష్ అని స్థానికులు చర్చించుకుంటున్నారు. పులివెందుల మున్సిపాలిటీని ఇండోర్ తరహాలో తీర్చిదిద్దాలనే సంకల్పంతో అధికారులు, పురపాలక పాలక వర్గం కృషి చేస్తోంది. ఆ మేరకు నిత్యం పురపాలక వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, పురపాలక కమిషనర్ వివి నరసిం హారెడ్డి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. అధికారులతో ఉదయాన్నే ప్రతి వార్డుకు వెళుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి తడి, పొడి చెత్త వేరు చేసిన తర్వాత దాన్ని ఎరువుగా మార్చేందుకు నూతనంగా రూ.12.5 కోట్లతో గ్యార్‌బేజ్ ట్రాన్స్‌పర్ స్టేషన్ యంత్రాన్ని (జిటిఎస్) నిర్మించారు. ముఖ్యంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్‌లో భాగంగా అలాగే ఎన్‌జిటి ఇచ్చిన గైడెన్స్ ప్రకారం తడి, పొడి చెత్తను వేరు చేయకుండా రోడ్లపై వేస్తే రూ.5000 జరిమానా కూడా వేయవచ్చునని పురపాలక అధికారి పేర్కొంటున్నారు. అంతకుముందు పలుమార్లు ప్రజలకు అవగాహన కూడా పూర్తిగానే కల్పిస్తున్నారు. ఇందుకు ప్రజలు కూడా సహకరి స్తున్నారని అధికారులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. పురపాలక తరపున ప్రతి ఇంటికి రెండు బుట్టలను అందజేశారు. 163 మంది సిబ్బందితో, 18మంది శానిటేషన్ సెక్రటరీల అను సంధానంతో శానిటేషన్ అధికారి మురళి నిత్యం పర్యవేక్షిస్తూంటారు. తడి,పొడి చెత్త వేసేందుకు నూతనంగా 24 వాహనాలు వార్డుల్లో ఉదయం నుంచి తిరుగుతూ ఉంటాయి. ఈ వాహనాలకు, జిటి ఎస్‌కు, చెత్త బుట్టలకు దాదాపు రూ.25 కోట్లు ఖర్చు చేశారు. వేరు చేసిన చెత్త మొత్తాన్ని రెండు విధాలుగా విడదీస్తారు. తడి చెత్తను కంపోస్ట్ యార్డుకు తరలించి, పొడి చెత్తను జిటిఎస్ మిషన్‌లో వేసి తద్వారా వస్తున్న ఎరువును సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపిస్తారు. జిటిఎస్ మిషన్లు రాయలసీమలో తిరుపతి, పులివెందులలో మాత్రమే ఉన్నాయి. దాదాపు 90 శాతం ప్రతి ఇంటివారు తడి,పొడి చెత్తను వేరు చేస్తున్నారని అధికారులు చెబుతున్నారు. 2022లో పులివెందుల పురపాలకకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు వచ్చింది. ఈ స్ఫూర్తితో మరిన్ని అవా ర్డులు తెచ్చేందుకు పుర పాలక సభ్యులు, అధి కారులు అడుగులు వేస్తున్నారు.

24 గంటల్లో సమస్యను పరిష్కరిస్తాం

పులివెందుల మున్సిపాలిటీలో ఏదైనా సమస్య ఉందని తమ దృష్టికి తెస్తే 24గంటల్లోనే పరిష్కరిస్తాం. పారిశుధ్యానికి సంబంధించి ప్రతి 750 మీటర్లకు ఒకరిని నియమించాం. పాలక వర్గం, పురపాలక అధికారులతో కలిసి మున్సి పాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముం దుకెళుతున్నాం. సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి పురపాలక అభివృద్ధికి సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఓపెన్ డ్రైనేజీలు క్లీనింగ్ చేస్తున్నాం.



- డాక్టర్ వల్లపు వరప్రసాద్, పురపాలక చైర్మన్

తడి,పొడి చెత్తపై అవగాహన కల్పిస్తున్నాం

పులివెందుల మున్సిపాలిటీలో తడి,పొడి చెత్తను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వేరు చేసిన చెత్తను జిటిఎస్‌కు పంపిస్తాం. దీని ద్వారా వచ్చిన ఎరువును ఉచితంగానే సిమెంట్ ఫ్యాక్టరీలకు అందజేస్తున్నాం. వేసవిలో ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలు గురించి కూడా అవగాహన కల్పిస్తున్నాం. ఉదయం నుంచి చెత్త బండ్లు వార్డులలో తిరుగుతూ ఉంటాయి. సాయంత్రం పూట ఒక ప్రత్యేక వాహనంలో అంగళ్ళ వద్ద ఉన్న చెత్తను తీసుకెళతారు.



- వివి నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్

ప్రతిరోజూ చెత్త బండ్లు వస్తాయి

ప్రతిరోజు మా ఇంటి ముంగిటికే తెల్లవారుజామునే పురపాలక చెత్త బండ్లు వస్తాయి. తడి,పొడి చెత్త వేరు చేసేందుకు ఇచ్చిన రెండు బుట్టలను వినియోగిస్తాం. నిత్యం ఉదయాన్నే పారిశుధ్య కార్మికులు పరిసరాలను శుభ్రం చేస్తారు. మా ప్రాంతం శుభ్రంగా ఉంటుంది.



- విజయమ్మ, స్థానికురాలు

సమస్య వెంటనే పరిష్కారం

మా ఇంటి వద్ద డ్రైనేజీకి సంబంధించి వాటర్ పోవడంలేదని చెప్పిన వెంటనే మున్సిపల్ అధికారులు బాగు చేశారు. తడి,చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాన్ని అవగాహన కల్పించారు. అప్పటి నుంచి రెండు బుట్టలలో దానిని వేరుచేసి మున్సిపాలిటీ చెత్త వాహనంలో వేస్తున్నాం.



- రామలక్ష్మి, స్థానికురాలు

గోడౌన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



సిబ్బందితో విన్యాసాలు చేయిస్తున్న అగ్నిమాపక అధికారి

ప్రజాశక్తి - వేంపల్లె

గ్యాస్ గోడౌన్‌లలో పని చేసే సిబ్బంది అగ్ని ప్రమాదాలపై జాగ్రత్త వహించాలని ఫైర్ స్టేషన్ ఇన్‌ఛార్జి అధికారి శివకుమార్ సూచించారు. అగ్ని మాపక వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం స్థానిక సాయి రజిత హెచ్‌పి గ్యాస్ గోడౌన్‌లో అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల్లో చాకచక్యంగా బయటపడాలని సూచించారు. గోడౌన్‌లో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనంతరం అక్కడ అగ్నిమాపక సిబ్బంది విన్యాసాలు చేశారు. కార్యక్రమంలో డ్రైవర్ ఆపరేటర్ చిన్న పెద్దయ్య, లీడింగ్ ఫైర్‌మెన్‌లు వెంకట సుబ్బయ్య, హరిబాబు, ఎస్ఎండి సాలార్, ఫైర్‌మెన్ ప్రభాకర్‌రావు, హోంగార్డ్ జాన్‌కుమార్, వెంకట రమణాచారి, గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు.

దువ్వూరు : అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా మండలంలోని పలుచోట్ల మైదుకూరు అగ్నిమాపక సిబ్బంది అవగాహన సదస్సులు నిర్వహించారు. కానాగూడురు వద్ద గల ఐఒసిఎల్ పెట్రోల్ బంక్‌లో ఇంధనాల వలన జరిగే ప్రమాదాలపై అగ్నిమాపక అధికారి శివప్ప అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐఒసిఎల్ నిర్వహకులు నాగేశ్వర్‌రెడ్డి, శ్రీ సూర్య గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు ఓబుల కొండారెడ్డి, సిబ్బంది, అగ్ని మాపక సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణ సూచించారు. స్థానిక హెచ్‌పి గ్యాస్ గోడౌన్ దగ్గర అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గోడౌన్‌లో పనిచేస్తున్న సిబ్బందికి అవగాహన కల్పించారు.

రబీ వరి పంట నూర్పిడి ప్రారంభం

ప్రజాశక్తి - చాపాడు

రబీ సీజన్‌లో సాగు చేసిన వరి పంట నూర్పిడి పనులు ప్రారం భమయ్యాయి. సోమాపురం, ఆనందాశ్రమం, సీతారామపురం, చాపాడు, చియ్యపాడు, కుచ్చుపాప, అయ్యవారిపల్లి, రామదాసుపురం, అల్లాడుపల్లె తదితర గ్రామాల్లో డిసెంబర్ చివరిలో వరి పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం పంట పూర్తి కావడంతో వరి కోత మిషన్‌ల ద్వారా నూర్పిడి పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు 32 బస్తాల వరకు దిగుబడి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు. మండల వ్యాప్తంగా 3వేల ఎకరాల వరకు వరి పంటను సాగు చేశారు. ఖరీఫ్‌లో మండల పరిధిలో 16 వేల ఎకరాలలో కెసి కాలువ నీటి ఆధారంగా వరి పంటను సాగు చేశారు. రబీలో కూడా కెసికి నీరు రావడంతోపాటు, కుందూ నీటి ఆధారంగా బోరు బావులున్న రైతులు సాగు చేశారు. కెసి పరిధిలో వరి పంటతోపాటు నూగు, పెసర, మినుము పంటలు రైతులు సాగు చేశారు. ఖరీఫ్‌తో పోల్చుకుంటే వరిలో ప్రస్తుతం దిగుబడి ఏమాత్రం తగ్గడం లేదని రైతులు పేర్కొంటున్నారు.



సోమాపురం వద్ద నూర్పిడి చేసిన వరి ధాన్యం

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

- తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మహిళలు ఆర్థికంగా బలోపేతం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం మహిళా సమాన్ సేవింగ్ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోస్టాఫీస్‌లో మంగళవారం కొత్త పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు లేదా ఆడపిల్లలు దగ్గరలో ఉన్న పోస్టాఫీస్‌లో ఖాతా ప్రారంభించి కనీసం రూ.1000 నుండి రూ.2 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చునని తెలిపారు. మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకానికి అత్యధికంగా వడ్డీ 7.5శాతం కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని జమ్మలమడుగు సబ్ డివిజనల్ అధికారి అనిల్‌రెడ్డి తెలిపారు. ఎల్ఎస్‌జి పోస్టాఫీస్‌లో మహిళా సమ్మన్ సేవింగ్ సర్టిఫికెట్ పథకం ఓపెన్ చేసి పాస్ బుక్‌లను శ్రీనివాసరావు ఖాతాదారులకు అందజేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు పోస్ట్ మాస్టర్ రమణారెడ్డి, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

పులివెందుల రూరల్ : విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పురపాలక చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, ఎంఇఒ వీరారెడ్డి పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో స్థానిక అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల(మెయిన్)లో నిర్వహిస్తున్న పాలీసెట్, ఎపిఆర్‌జెసి సెట్‌లకు ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉచిత శిక్షణకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు పంపిణీ చేశారు.

చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

పట్టణంలో ఉన్న ఆటోమొబైల్స్ స్పేర్ పార్ట్స్ షాపుల యజమానులు స్పేర్ పార్ట్స్ విక్రయానికి సంబంధించి బిల్లులు ఇవ్వడంలేదని, ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని, అలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు అనుబంధ పట్టణ ఆటో యూనియన్ అధ్యక్షులు ఆదాము, నాయకుడు దాసరి విజయ్ డిమాండ్ చేశారు. ఆ మేరకు వారు మంగళవారం మాట్లాడుతూ ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి ఆటో తోలితే వచ్చే ఆదాయం ఆటో స్పేర్ పార్ట్స్ ఖర్చులకే సరిపోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల చిన్న కుటుంబాలు ఆటోలపై జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అబ్రహం, మన్సూర్, శ్రీను పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కుష్టు రోగులకు పాదరక్షలు పంపిణీ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని ఖాజీపేట, మిడుతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని 11 మంది కుష్టు రోగులకు సూక్ష్మ కణ రబ్బరు (ఎంసిఆర్) పాదరక్షలను ఖాజీపేట పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ఎస్.ముబీన్, ఎస్.అయేషా సుల్తానా ఆధ్వర్యంలో.. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి, జిల్లా కుష్ఠు, క్షయ వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ ఎస్.ఖాదర్‌వలి పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఖాదర్‌వలి మాట్లాడుతూ విజయవాడకు చెందిన లెప్ర సంస్థ వారు ప్రభుత్వ ఆదేశాల మేరకు అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ విక్టర్ మనోహర్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య, సిహెచ్‌ఒ వెంకటసుబ్బమ్మ, ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపర్‌వైజర్ సునీల్‌కుమార్, ఆశా కార్యకర్తలు ఉమా మహేశ్వరి, వెంకట సులోచన, ఎలీసమ్మ, పద్మావతి పాల్గొన్నారు.



పాదరక్షలు అందజేస్తున్న వైద్య సిబ్బంది

రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి - ముద్దనూరు

వేసవిలో యువతకు ఉత్తేజాన్ని కలిగించేందుకు ముద్దనూరు ఎస్వీజి యూత్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు నియోజకవర్గస్థాయిలో గురువారం నుంచి హర్డ్ టెన్నిస్ క్రికెట్ బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మంగళవారం నిర్వాహకులు వరద రాఘవ, మల్లిఖార్జున తెలిపారు. జమ్మలమడుగు రాహదారిలోని జగనన్న కాలనీ పక్కన ఉన్న మైదానంలో టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు చెప్పారు. గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి రూ.30వేలు, ద్వితీయ బహుమతి రూ.15వేలు ఉంటుందన్నారు. బెస్ట్ బౌలర్ ఆఫ్ ది టోర్నమెంట్, మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ ఇవ్వనున్నట్లు తెలిపారు. తుది నిర్ణయం నిర్వాహకులదేనని తెలిపారు. వివరాలకు 87904 05059, 99480 51605నంబర్లను సంప్రదించాలన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆర్‌డిఒ శ్రీనివాసులు తెలిపారు. కార్యాలయ సిబ్బందిచే మినరల్ వాటర్ చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజనల్ పరిపాలనా అధికారి అక్బాల్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

ఆ మూడు పార్టీలు బిజెపి చేతిలో కీలుబొమ్మలు

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి, టిడిపి, జనసేన పార్టీ బిజెపి చేతిలో కీలుబొమ్మలని, ఆ పార్టీలకు ఓట్లు వేస్తే బిజెపికి వేసినట్లేనని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ అని ఎద్దేవా చేశారు. బిజెపి రాష్ట్రానికి నెంబర్ వన్ దుష్మాన్ అన్నారు. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేకహోదాకు పంగనామం పెట్టిందని విమర్శించారు. ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందని తెలిపారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సృష్టి పలికిందన్నారు. పోలవరాన్ని ప్రశ్నార్థకం చేసిందన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్మకానికి పెట్టిందని తెలిపారు. ఇంత జరుగుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీ బిజెపిని పల్లెతు మాట కూడా అనకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి వంద శాతం ఓట్లు వచ్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.

క్రైం కార్నర్

లారీ ఢీకొని విద్యార్థి మృతి

ప్రజాశక్తి - బద్వేలు

స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం మధ్యాహ్నం బద్వేల్ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన గోకుల్ (18) అనే విద్యార్థి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా వెనకవైపు నుంచి వేగం గా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడగా, సీమంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. అర్బన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన గోకుల్

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IP No: 14/2022

Between:

షేక్ మహబూబ్ బాషా ...పిటిషనర్

ఆండ్

షేక్ హయత్ భాషా వగైరాలు ...రెస్పాండెంట్స్

To

ఆర్.3

కడవకంటి నాగలక్ష్మి, భర్త రామచంద్రయ్య, నివాసం ఆకుల బజారు, రాజంపేట గ్రామం మరియు మండలం, కడప జిల్లా.

అర్ 5

షేక్ మునీర్, తండ్రి షేక్ మీరా సాహెబ్, కేరాఫ్ షేక్ అస్మా, ఇండ్లూరు గ్రామం, పెనగలూరు మండలం, కడప జిల్లా.

పై నెంబరు ఐపీలో మూడు మరియు ఐదు రెస్పాండెంట్లు అయిన మీరు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకొననందున కోర్టు వారు మీకు నోటిసు జారిచేయు నిమిత్తం తేదీ 28.04.2023నకు వాయిదా వేసి సదరు వాయిదాను ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు .కావున మీరు పై తెలిపిన వాయిదా రోజున ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది

ఇట్లు

గుడిపూడి సురేంద్ర

ఎం. ప్రమోద్

పిటిషనర్ తరపు న్యాయవాదులు ఒంగోలు, ప్రకాశం జిల్లా.

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE :: KADAPA.

O.S.No. 721/2022

J.Satyanarayana. **...Plaintiff**

Vs

Shaik Sardar, S/o. Late Hussain Saheb, aged about 42 years, Muslim, Employee, Driver, C/o. Krushi Vignana Kendram, Vutukuru(V), C.K. Dinne (M), Kadapa District. **...Defendant**

SUMMONS TO THE DEFENDANT

That the Plaintiff filed the above suit for recovery of amount under Promissory Note and the matter is posted to 28.4.2023 for your appearance. Please take notice and appear on 28.4.2023 at 10.30 AM in the above Court, either in person or through Advocate, failing which the matter will be heard and disposed in your absence.

//By Order of the Court//

M.VENKATA RAMANA
Advocate,
KADAPA.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-PRINCIPAL DISTRICT JUDGE, KADAPA.

M.V.O.P. No. 246/2022

Karnasi Jamal Basha @ Karnaasi Jamal Basha, S/o Pedda Jamal Valli, age 32 years, residing at Narasapuram Village, Sri Kasinayana Mandal, Kadapa Dist. **...Petitioner/ Claimant**

Vs

S.Chand Basha, S/o Moulali, aged about 27 years, owner of the Car bearing No.AP39-EC-5499, residing at Varikuntla Village, S.A.Kasinayana Mandal, YSR Kadapa District. **...Respondent No.1**

NOTICE

పై నెంబరులోని పిటీషనర్ Under Section 166 of M.V.Act. 1988 amended R/W.Rule 476 of the A.P.M.V. Rules క్రింద నష్టపరిహారము కోరి పై కేసు దాఖలు చేసియున్నాడు. మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 04-05-2023 తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై తెలుపుకొనవలెయును. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Court//

J.VIJAY KUMAR
Advocate for Petitioner,
KADAPA.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE: KADAPA.

E.P.No. 49 of 2022 in O.S.No.308 of 2009.

Between:

Koppalu Hari Kumar Reddy, S/O of late Ramachandra Reddy, aged about 62 years, Hindu, resident of D.No. 20 /1021, R.K.Nagar, Kadapa City and District. **...Petitioner/D.Hr**

And

Putta Venkateswarlu, Son of P. Ramamohan, Hindu, aged about 62 years, Business, resident of D.No. 13/614, Y.V.Street, Kadapa City and District. **.../Respondent/J.Dr**

ప్రతివాదికి నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా ప్రతివాది హాజరు నిమిత్తము తేదీ.12/05/2023 ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని,వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం.సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్: 9440673990.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KADAPA

I.A.No. 104 of 2021 in I.A.No.1394 of 2019 in O.S.No. 821 of 2019

Between:

Chinnagorla Sainath Reddy, Son of late Chinnagorla Rami Reddy, aged about 41 years, Contractor, Hindu, resident of D.No. 5-54, chiyyedu Village, Anantapur Rural Mandal, Anantapur District. **...Petitioner/3rd Party/ Claimant**

And

1. Smt. K. Sudha Rani, Wife of Late Rajendra Prasad, aged about 49 years, Hindu, residing at D.No. 61/1200, NGO Colony, Kadapa City and District.
2. S. Ramesh, alias S. Ramesh Babu, Son of Adi Narayana, aged about 53 years, Hindu,
3. Smt. S. Mahalakshmi, Wife of S.Ramesh, aged about 35 years, Hindu,

Both Respondent Nos.2 and 3 are residing at D.No. 20/883, Balaji Nagar, Kadapa Town and Kadapa District. **...Respondents/Petitioner/Respondents**

ప్రతివాదులకి రెస్పాండెంట్స్ 2 మరియు 3కు నోటీసు

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా 2 మరియు 3వ ప్రతివాదుల హాజరు నిమిత్తము తేదీ.12/05/2023 ఉదయం. 10.30 గంటలకు పై కోర్టు నందు వాయిదా కలదు. మీ హాజరు కొరకు వాయిదా వున్నది. కావున స్వయంగా కాని, వకీలు ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

యం.సురేష్ కుమార్
అడ్వకేటు,
కడప. సెల్: 9440673990.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE: KADAPA.

Original Suit No. 92 of 2022

Between:

Rajoli Sai Saran Reddy, Son of Rajoli Veera Reddy, aged about 27 years, Hindu, Managing Partner in M/s Sri Arunachaleswara Infra, bearing registered No. 59/2021, resident of D.No. 7/347-15B, Simhapuri Colony, H/o Chinna Chowk, Kadapa City and District. **...Plaintiff**

And

1. K. Gopala Krishna @ Gopala Krishna Reddy, Son of Koti Reddy, aged about 80 years, Hindu, resident of D.No. 20/58, Prakash Nagar, Near LIC Quarters, Kadapa City and District.
2. Bommepalle Papi Reddy, Son of B. Narayana Reddy, aged about 60 years, Agriculturist, Hindu, resident of Srirangarajupalle, C.K.Dinne Mandal, Kadapa District. **...Defendants**

I.A.No. 508 of 2022 in Original Suit No. 92 of 2022.

NOTICE TO RESPONDENT Nos.1, -DEFENDANT Nos.1.

Please take notice that the petitioner/plaintiff have filed the above I.A. against you for grant of temporary injunction, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 12.05.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

I.A.No. 509 of 2022 in Original Suit No. 92 of 2022.

NOTICE TO RESPONDENT Nos.1. -DEFENDANT Nos.1,

Please take notice that the petitioner/plaintiff have filed the above I.A against you for grant of temporary injunction, case stands posted for your appearance either personally or through an advocate, at 10.30 A.M. on 12.05.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

SUIT SUMMON TO DEFENDANT No.1,

Please take summons that the plaintiffs have filed the above suit against you for specific performance of agreement of sale dt. 03.04.2021 and for permanent injunction, case stands posted for your appearance either personally or through an advocate at 10.30 A M. on 12.05.2023 before the said court and if you fail to appear, matter will be decided exparte.

M.SURESH KUMAR, M.A.B.L.,
Advocate,
Kadapa. Cell: 9440673990.